కార్తీక దీపాలు



చండీహోమం నిర్వహిస్తున్న వేదపండితుడు

పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



లక్ష్మీగణపతి ఆలయ పూజలో కార్పొరేటర్ పావని



పౌర్ణమి వెలుగులు



వైభవంగా కార్తీక పౌర్ణమి



న్యూరామాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి

● భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు, దేవాలయాలు ● కార్తీక దీపాల వెలుగులో ఆలయాల పరిసరాలు

నల్లకుంట: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. న్యూనల్లకుంటలోని శ్రీసీతారామాంజనేయ సరస్వతి ఆలయ ప్రాంగణంలోని పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం శివుడికి నెయ్యితో అభిషేకం చేశారు. అనంతరం రామలింగేశ్వర స్వామిని ఆలయంలో కార్పొరేటర్ జి.రచనశ్రీ శివుడికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, అధ్యక్షుడు జి.వెంకటేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దోమలగూడలో జ్వాలా తోరణం

అదే విధంగా దోమలగూడ హనుమాన్ దేవాలయంలో జరిగిన జ్వాలా తోరణం పూజా కార్యక్రమాల్లో బీజేపీ ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, ఆలయ అర్చకులు అల్లం ప్రభు, మహేందర్, శేష ఆచార్యులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కవాడిగూడ కొత్త బజార్‌లోని సంకట విమోచన ఆలయంలో బాలాంజనేయస్వామి దేవాలయంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జగదీష్ మందిర్ ఆలయంలో ఉన్న శివలింగాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉదయం నుంచి సాయంత్రం వరకు అభిషేకాలు, ప్రత్యేక అర్ధనారీశ్వరుడిగా పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.

జ్వాలా తోరణం

ఆలయ ప్రాంగణంలో శివాలయం ఎదురుగా 'జ్వాలా తోరణం (యమ ద్వారం)'నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించి ఆది దంపతుల మొక్కులు తీర్చుకున్నారు. అలాగే లింగాల గడ్డ శివాలయం, బ్రాహ్మణ హాస్టల్ లేన్‌లోని బీరప్ప దేవాలయం, తిలక్‌నగర్‌లోని శివాలయం, టీఆర్టీ కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

శంకరమఠంలో చండీహోమం..

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని నల్లకుంట శంకరమఠంలో పూజలు నిర్వహించారు. చంద్రమౌళీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మఠం ప్రాంగణంలోని శక్తి గణపతి ఆలయంలో గణపతికి తొలి పూజలు చేశారు. శారదాంబకు కుంకుమ పూజలు చేసి హారతులు ఇచ్చారు.

◆ అనంతరం మఠం ప్రాంగణంలో యాగ శాలలో అర్చక స్వాములు శ్రీనివాసశర్మ మంత్రోచ్చరణల నడుమ 'చండీహోమం' నిర్వహించారు. ఈ సందర్భంగా హోమంలో అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలు,నవధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు హోమంలో వేసి ఆవు నెయ్యితో పూర్ణాహుతి కావించారు. భక్తులకు భోజన ప్రసాద వితరణ కావించారు.

భక్తి సంగీత కచేరి

నల్లకుంట: కార్తీక మాసం మన దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తి సంగీత కచేరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా రేడియో, టీవీ కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి, మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ వసుధా మూర్తి శిష్య బృందం ఆలపించిన అన్నమయ్య కీర్తనలు, భక్తి గీతాలు అలరించాయి. చివరగా ఆలయ పాలక మండలి ప్రతినిధులు నిర్వాహకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ థెరపిస్టు యామిని పాల్గొన్నారు.



రాఘవేంద్రస్వామి మఠంలో..

కాచిగూడ: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం బర్కత్‌పురలోని రాఘవేంద్రస్వామి మఠంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తులసి, ఉసిరి చెట్లకు పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. శివుడికి అభిషేకాలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

ఆలయాల్లో శివ నామస్మరణ..
పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ

చిక్కడపల్లి: పవిత్ర కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆర్టీసీక్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి దేవాలయం, వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా క్షీరాలింగేశ్వరస్వామికి ఏకవార మహన్యాస రుద్రాభిషేకాలు, ఉదయం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. రాత్రి జ్వాలా తోరణం అత్యంత వైభవంగా కొనసాగింది. ఆలయాల ప్రాంగణాలు భక్తులు దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమాలలో లక్ష్మీగణతి ఈఓ పి.లక్ష్మారెడ్డి, ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, భవనందశర్మ, జగన్ మోహనాచార్యులు, గోపాలాచారి, ఆంజనేయ స్వామి ఆలయ ఈఓ దేవనాథ ప్రధానార్చకులు బుగ్గ లక్ష్మీపతి శర్మ, వెంకటాద్రి పాల్గొన్నారు.



పూజలో కార్పొరేటర్ పావని, ఈఓ లక్ష్మారెడ్డి

కవాడిగూడ డివిజన్‌లో కార్తీక పౌర్ణమి శోభ

కవాడిగూడ: కార్తీక సౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కవాడిగూడ డివిజన్‌లోని శివాలయాలతో పాటు ఇతర ఆలయాలు శుక్రవారం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. కవాడిగూడ మెయిన్‌రోడ్‌లోని ముదిగొండ శంకరారాధ్య మఠంలో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ శివ నామస్మరణతో మార్మోగాయి. కవాడిగూడ అడ్వకేట్స్ కాలనీలోని బాలత్రిపుర సుందరిదేవి





ఆంజనేయస్వామి, లక్ష్మీగణపతి ఆలయాల్లో సత్యనారాయణస్వామి వ్రతం



రాఘవేంద్రస్వామి మఠంలో పూజలు

న్యాయస్థానం ఉత్తర్వులను గౌరవించాలి

బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి

అంబర్‌పేట: అంబర్‌పేట బతుకమ్మ కుంట స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకునే చర్యలపై న్యాయస్థానం స్టేట్‌కో విధించింది. రెండు వారాల పాటు స్థలం యథావిధిగా ఉండి అందులో ఎలాంటి చర్యలు చేపట్టొద్దని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసినట్లు బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఛే-నంబర్ చౌరస్తాలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ.. ప్రైవేటు స్థలమని తాము పత్రాలు చూయించినప్పటికీ హైడ్రా తామకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా స్వాధీనం చేసుకునే చర్యలకు ఉపక్రమించిందన్నారు. హైడ్రా చర్యలపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో స్టేటస్ కో వచ్చినట్లు ఆయన వెల్లడించారు. కొద్ది మంది వ్యక్తులు హైడ్రా కమిషనర్‌కు తప్పుదారి పట్టిస్తున్నారని ఎడ్ల సుధాకర్‌రెడ్డి వాపోయారు. న్యాయస్థానంపై విశ్వాసంతో తాము పోరాడుతామని పేర్కొన్నారు. న్యాయస్థానం ఉత్తర్వులు గౌరవించి బతుకమ్మ కుంటలో హైడ్రా చేపట్టిన చర్యలను నిలిపివేయాలని ఆయన కోరారు. కోర్టు ఉత్తర్వులను సంబంధింత అధికారులకు అందించినట్లు తెలిపారు.

అంబేడ్కర్ కళాశాలకు వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్



వెయిట్ లిఫ్టింగ్‌లో పతకాలు సాధించిన విద్యార్థులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో పోటీల్లో బాగ్‌లింగంపల్లి అంబేడ్కర్ కళాశాల ప్రథమ స్థానంలో నిలిచి చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. శుక్రవారం అన్వర్ ఉలూమ్ కళాశాల ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలలో జె.సాయివర్ధన్ 230 కిలోలు ఎత్తి బంగారు పతకాన్ని సాధించాడు. బి.కార్తిక్ 130 కిలోల బరువును ఎత్తి 109 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. సయ్యద్ ఉనైఅయాజ్, బి.శరత్‌కుమార్‌లు 110 కిలోలు ఎత్తి కాంస్య పతకాన్ని సాధించారు. ఎండీ ఆసిఫ్ 105 కిలోలు ఎత్తి 61 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ రాజేష్, వివిధ కళాశాలల డైరెక్టర్లు పాల్గొని విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్‌ను అందజేసినట్లు కళాశాల కరస్పాండెంట్ జి. సరోజ వివేక్ తెలిపారు.


హౌసింగ్ బోర్డు దుకాణాలు తెరిపించాలి



మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న శ్యామ్‌యాదవ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: పదేళ్లుగా మూతపడ్డ బాగ్‌లింగంపల్లిలోని హౌసింగ్‌బోర్డుకు సంబంధించిన షాపులను తెరిపించి రిజిస్ట్రేషన్ చేయాలని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హౌసింగ్‌బోర్డు షాప్స్ అసోసియేషన్ బాగ్‌లింగంపల్లి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రానికి స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ రేటుకంటే పది శాతం తక్కువతో షాపు యజమానులకు రిజిస్ట్రేషన్ చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు ఏ.శ్యామ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సి. కుమార్, ఉపాధ్యక్షులు రాజేందర్, మహేందర్, షరీఫ్, వెంకటేశ్వర్‌రావు, అశోక్ తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ అప్పీల్ కమిటీ సభ్యుడిగా శ్రీనివాస్‌రెడ్డి



అంబర్‌పేట: బీజేపీ రాష్ట్ర స్థానిక సంస్థల అప్పీల్ కమిటీ సభ్యుడిగా బాగ్ అంబర్‌పేటకు చెందిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. శ్రీనివాస్ రెడ్డి నియామకాన్ని ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రకటించారు. డీడీకాలనీలోని ఆయన నివాసంలో పలువురు బీజేపీ నాయకులు కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. తనకు బాధ్యతలు వచ్చేలా చొరువ తీసుకున్న పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు అండగా ఉంటాం

అంబర్‌పేట: పేదలకు అండగా ఉండేందుకు నిత్యం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద 25 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. రూ.9.10 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గంలో పేదలకు అండగా ఉంటామన్నారు. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని అన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.



'ప్రభుత్వాలను దించే సత్తా విద్యార్థులకు ఉంది'

కాచిగూడ: విద్యార్థులను విస్మరిస్తే.. ప్రభుత్వాలను దించే సత్తా విద్యార్థులకుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. నాలుగు రోజుల్లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్స్ పెంచాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాన్ని ఆపడం ఎవరి తరం కాదన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో ఈనెల 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తరగతులను బహిష్కరించి చేపట్టిన కలెక్టరేట్లు, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు కళాశాలల యాజమాన్యాలు కూడా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇంత వరకు స్కాలర్‌షిప్స్, ఫీజులకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్ ఇవ్వలేదన్నారు. రూ.14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి రూ.4వేల కోట్లు బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. నిధులు లేవంటూనే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ చెల్లించకుండా కొందరు కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. 14లక్షల మంది విద్యార్థులు ఒకేసారి రోడ్లపైకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం కాచిగూడలో జరిగిన సమావేశంలో నీలం వెంకటేష్, ఆళ్ళ రామకృష్ణ, జి.అనంతయ్య, నంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలి



ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్కైలాబ్‌బాబు, శ్రీరామ్‌నాయక్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ అవెలబుల్ స్కీమ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 18 నుంచి దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో ఈ స్కీమ్ కింద 9వేల మంది దళిత పిల్లలు, 6వేల మంది గిరిజన పిల్లలు చదువుతున్నారుని అన్నారు. ప్రతిఏటా ఫీజులు చెల్లించాల్సిన ప్రభుత్వం రెండేళ్లుగా రూ.175 కోట్లు చెల్లించకుండా అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి టి.నాగరాజు, గిరిజన సంఘం అధ్యక్షుడు ధర్మానాయక్, బి.కిరణ్, కె.అశోక్‌రెడ్డి, జగదీష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



సుల్తాన్ ఖురేషిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ యువ నేత ముఠా జైసింహ

ముషీరాబాద్: ఆపదలో ఉన్న కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటానని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్‌కు చెందిన సీనియర్ నాయకులు మీరజ్ సుల్తాన్ ఖురేషీ విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ముఠా జైసింహ మహ్మద్‌నగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య సేవలు పొందేందుకు అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌ను గాంధీనగర్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్, నాయకులు వల్లాల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి బాలలకు ఆటల పోటీలు



చిన్నారులకు చేయూతనిస్తున్న బేతేల్ గ్రాస్పెల్ చర్చ్ నిర్వాహకులు

అంబర్‌పేట: వీధి బాలలకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాల్సిన అవసరం ఉందని బేతేల్ గ్రాస్పెల్ చర్చ్ సంఘం అధినేత డాక్టర్ సుధాకర్ ఆకాంక్షించారు. గోల్నాకలో చర్చ్ ఆధ్వర్యంలో వీధి బాలల కోసం శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే దుప్పట్లు, దుస్తులు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. చర్చ్ ఆధ్వర్యంలో నిత్యం 40 మంది విద్యార్థులకు ట్యూషన్‌తో పాటు భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చర్చ్ ప్రతినిధులు జి. వరకుమార్, పద్మా తదితరులు ఉన్నారు.

చేనేతను గాలికి వదిలేశారు

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని గాలికి వదిలేశాయని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత, టెక్స్‌టైల్‌ను రెండిటిని కలుపుతూ చేనేతకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయిస్తే బీజేపీ అధికారంలోకి వచ్చాక కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న సంక్షేమ పథకాలను రద్దు చేశారని అన్నారు.

◆ ప్రత్యేక చేనేత బోర్డును ఏర్పాటు చేసి రూ.1000కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేత రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. డిసెంబర్ 10న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆత్మీయ కలయిక పేరిట సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆశయ్య, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి మురళీధర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) చైర్మన్ పదవి కాలం డిసెంబర్ 3వ తేదీతో పూర్తవుతుందని ఈసారి బీసీలకు టీజీపీఎస్సీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. మంత్రుల నుంచి కార్పొరేషన్ల చైర్మన్ల వరకు కేవలం ఒకే ఒక సామాజికవర్గానికి చెందిన వారికి అవకాశాలు దక్కుతున్నాయని ఆయన పేర్కొన్నారు. బీసీలను గుర్తించి బీసీల అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జల్సాలకు అలవాటు పడి సెల్‌ఫోన్ల చోరీ

● బాలుడితో కలిసి చోరీలు చేస్తున్న వైనం
● యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు
● బాలుడిని బాలర సదన్‌కు తరలింపు



కాచిగూడ: ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, జల్సాలకు అలవాటు పడి సెల్‌ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఓ కూలీని శుక్రవారం కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఏసీపీ రఘు కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెల్లూరుకు చెందిన రాందాస్ కుమారుడు షెట్టి రాకేష్ (23) తుర్కయాంజాల్ ఇంజాపూర్‌లోని నీలాద్రినగర్‌లో నివాసం ఉంటూ కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల కోసం అక్రమంగా డబ్బు సంపాదించడానికి సెల్‌ఫోన్ దొంగతనాన్ని ఎంచుకున్నాడు. తన ఇంటి వద్ద ఉన్న మరో బాలుడితో కలిసి ద్విచక్రవాహనంపై తిరుగుతూ సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్నాడు.

◆ కాచిగూడలో జరిగిన సెల్‌ఫోన్ దొంగతనంపై సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించగా రాకేష్ చేసిన దొంగతనాలు బయట పడ్డాయని ఏసీపీ తెలిపారు. రాకేష్‌తో పాటు అతడికి సహకరిస్తున్న బాలుడిని పట్టుకుని వారివద్ద నుంచి 4 సెల్‌ఫోన్‌లు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. బాలుడిని బాలుర సదన్‌కు తరలించామని, రాకేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాచిగూడ ఎస్‌హెచ్‌ఓ చంద్రకుమార్, ఎస్సై రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలి



సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తిగుళ్ల సాగర్, అరిబండి ప్రసాద్‌రావు

చిక్కడపల్లి: చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి తిగుళ్ల సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 23న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగే రాష్ట్ర రైతు సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంఘం కార్యాలయంలో ఆయన సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు వత్తాసు పలుకుతూ చెరుకు రైతులకు చేదును మిగిలిస్తోందని ఆరోపించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరపిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు అరిబండి ప్రసాద్‌రావు, మూడ్‌శోభన్, బాలకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి



కాచిగూడ: రైలు ఢీకొని గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 14వ తేదీన రాత్రి గుర్తుతెలియని వ్యక్తి (30) ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గాయపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.